


# స్పందన టోర్నమెంట్‌కి అనూహ్య స్పందన



స్పందన ఫౌండేషన్ ఫ్లోరిడాలోని వెస్ట్ పాల్మ్ బీచ్‌లో నిర్వహించిన చారిటి క్రికెట్ టోర్నమెంట్‌కి అద్భుతమైన స్పందన లభించింది. సౌత్ ఫ్లోరిడాలోనే అతి పెద్దదైన ఈ టోర్నమెంట్‌లో క్రికెట్ అభిమానులు చాలా సందడిగా పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న స్పందన ఆధ్వర్యంలో జరిగిన ఈ టోర్నమెంట్‌లో క్రికెట్ ఆడే వాళ్ళే కాకుండా సేవా కార్యక్రమాల్ని ప్రోత్సహించాలనే వుద్దేశ్యంతో చాలా మంది ఉత్సాహంగా పాల్గొనటం గమనార్హం. ప్రతి సంవత్సరం ఇలా నార్త్ అమెరికాలో చాలా మంది ప్రవాసాంధ్రుల్ని భాగస్వామ్యుల్ని చేస్తూ వివిధ నిధి సేకరణ కార్యక్రమాల ద్వారా వచ్చే నిధితో స్పందన అదే ప్రవాసాంధ్రుల్ని వాళ్ళ వాళ్ళ స్వంత వూర్లో ప్రతిభవంతులైన పేద విద్యార్థుల్ని చదివించమని ప్రోత్సాహిస్తూ వినూత్న రీతిలో నిర్వహిస్తున్న ప్రతిభ ప్రాజెక్ట్ ఎంతో మంది ప్రవాసాంధ్రుల్ని చాలా ఆకట్టుకుంటోంది. 2008-09 విద్యాసంవత్సరానికి గాను స్పందన ఇలా సేకరించిన నిధితో ఆంధ్రప్రదేశ్‌లో 18 జిల్లాలలో 138 ప్రవాసాంధ్రుల్ని ద్వారా వాళ్ళ స్వస్థాలల్లో 138 ప్రభుత్వ పాఠశాలల్లో 2000 మంది విద్యార్థుల్ని చదివించారు. ఈ సంవత్సరం కూడా ప్రతిభ ప్రాజెక్ట్ కింద ప్రభుత్వ పాఠశాలల్లో ఎంపిక చేసిన ప్రతిభవంతులైన పేద విద్యార్థుల్ని చదివించేకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నట్లు స్పందన కార్యదర్శి గోవర్థన్ గాల్పల్లి చెప్పారు. ఇందుకు గాను ఈ సంవత్సరం నార్త్ అమెరికాలోని ప్రతి ఒక్క నగరంలోనూ నిధి సేకరణా కొరకు క్రికెట్ టోర్నమెంట్‌లు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

టోర్నమెంట్ విజేతలుగా నిలిచిన వాళ్ళకు స్పందన ప్రతినిధులు శ్రీని బల్మూరి, కిరణ్ నిడమానూరు, హరి ముత్తుస్వామి ఛాంపియన్ ట్రోఫీని అందజేశారు. సేవ భావంతో ముందుకు వచ్చి టోర్నమెంట్‌ని నిర్వహించటానికి అహర్నిశలు కష్టపడిన కార్యకర్తలు శ్రీనివాస్ కల్లూరి, శ్రీకాంత్, మురళి ముత్యం, హరి చీటి, నవీన్ మొదలి, నరసింహం జమ్మి, శివ వల్లభనేని లకు మెమెంటోలను ఇచ్చి కృజ్ఞతలు తెలిపారు. స్పందన వ్యవస్థాపకులు నాగేశ్వరరావు నిడమానూరు మాట్లాడుతూ ప్రవాసాంధ్రులు ఎవరైనా తమ ఊర్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిభవంతులైన పేద విద్యార్థుల్ని చదివించాలనుకుంటే స్పందనని **spandana@spandana.org** ద్వారా సంప్రదించాలని కోరారు.

